సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,15 ఏప్రిల్ 2024


# పేద మహిళ కుటుంబానికి గ్లోబల్ సపోర్ట్ వితరణ

-సంవత్సరం పాటు నెలకు రూ.2 వేల సహాయం




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** దుర్గ,మురళి అనే దంపతులు చాలా పేద కుటుంబం. ఇద్దరు పిల్లలు కలిగి ఉన్నారు. దురదృష్టవశాత్తు సుమారు 5 మాసాల క్రితం మురళి అనారోగ్య కారణంగా మృతి చెందాడు. దాని కారణంగా ఆమె తన పిల్లలతో ఒంటరిదయింది. గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ తనకు ఒక సంవత్సరం పాటు నెలకు 2 వేల రూపాయలు చొప్పున సహాయం అందిస్తే తనకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అందుకు మీరు సహకరించాలని కోరింది. దీనితో గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ త్రికాల చెన్న స్పందించి దాతల నుంచి సహాయం కోరగా స్పందించి అవినాష్ దంపతులు రూ.7.500, స్వాతి రూ.10 వేలు,రాజా దంపతులు రూ.5 వేలు,పాపారావు రూ.2 వేల ఒక్క రూపాయి, శంకరరావు 1000 రూపాయలు,బాల రూ.105 రూపాయలు సహాయం అందించారు. మొత్తం 25 వేల606 రూపాయలు సేకరించారు. దుర్గకు 4 నెలల క్రితం 8 వేల రూపాయలు ఇప్పుడు 9000 రూపాయలు అందించడం జరిగింది. తదుపరి 4 మాసాలకు గాని 8 వేల 500 రూపాయలు అందించడం జరుగుతుంది.కాగా సహాయం చేసిన దాతలకు ట్రస్టీ చెన్నా జనార్దన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టి చెన్నా ఉమా దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌పై దాడి చేసిన వారికి పుట్టగతులు ఉండవు

-డిప్యూటీ సిఎం 'కొట్టు' - నల్ల రిబ్బన్లతో మౌన నిరసన



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** సంక్షేమపథకాలఅమలుతో పేదలపాలిటపెన్నిధిగా ఆరాధించబడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిపై దాడి చేసిన వారికి, చేయించిన వారికి ఇకపుట్టగతులుఉండవని రాష్ట్రఉపముఖ్యమంత్రి,దేవాదాయ ధర్మాదాయ శాఖమంత్రి కొట్టు సత్యనారాయణ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ప్రజాక్షేత్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని, సీఎంజగన్‌ను ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోలేక ఇటువంటి పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారని తప్పు పట్టారు. జగన్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక ఇలాంటి దురాగతాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు.

ఈ దాడి వెనుక చంద్రబాబు కుట్ర ఉందని మంత్రి కొట్టు ఆరోపించారు. తాడేపల్లిగూడెంలో ఆదివారం నల్ల బ్యాడ్జీలు ధరించి మౌన నిరసన పాటించారు. శనివారం రాత్రి విజయవాడలో జగన్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు.



# గొప్ప దార్శనికుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాణంలో భారత రత్న డా.బి.ఆర్.అంబేద్కర్ పాత్ర మరువరానిదని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. ఏలూరు కలెక్టరేట్ లోని గౌతమి సమావేశ మందిరంలో ఆదివారం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డా.బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్,జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలోజిల్లా రెవిన్యూఅధికారిడి.పుష్పమణి, డిప్యూటీ కలెక్టర్ భానుశ్రీ, తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ గొప్పదేశభక్తి,మానవతా విలువలుకలిగినడా.బి.ఆర్.అంబేద్కర్‌గొప్పదార్శనికుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి జయ ప్రకాష్ డిఆర్‌డీఏ పిడి ఆర్.విజయ రాజు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎన్ఎస్ కృపవరం, పశు సంవర్ధకశాఖ జేడీ జి.నెహ్రూ బాబు,జిల్లా వ్యవసాయ అధికారి షేక్‌హబిబ్ బాషా,సెట్‌వెల్ సీఈఓ మెహ్రాజ్,పలు శాఖల అధికారులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మార్గం అనుసరణీయం



-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**భీమవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేటులోని వశిష్ట కాన్ఫరెన్స్ హాలు నందు ఆదివారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కరు133వజయంతి మహోత్సవాలు సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టరు, జిల్లా జాయింటు కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య,జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కరు రచించిన రాజ్యాంగంలో అందరూ సమానమే అని, తక్కువ, ఎక్కువ అని కాకుండా అందరికీ అన్ని హక్కులు కల్పించడం జరిగిందని, కుల నిర్మూలనకు ఆయన కృషి చేశారన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి. ప్రవీణ్ ఆదిత్య డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. చిన్నప్పుడు ఆయన ఎన్నో వివక్షతలను ఎదుర్కొన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి కె.శోభారాణి, జిల్లా కలెక్టరేటు పరిపాలనాధికారి పి.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పై దాడి హేయమైన చర్య - వైసిపి



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై రాయితో దాడి చేయడం హేయమైన చర్య అని వైసిపి ఏలూరు జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వాసిరెడ్డి మధు విమర్శించారు. జగన్ పై దాడిని నిరసిస్తూ వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో ఆదివారం మండల నాయకులు దేవరపల్లి ముత్తయ్య ఇంటివద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాడికొండలో ఈ నెల 13ననిర్వహించిన ప్రజాగళంబహిరంగ సభలో చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్కరూ ఒక రాయిని కానీ,ఏది దొరికితే దాన్ని తీసుకుని ఆ దున్నపోతు(జగన్) మీదవిసరండి. పాలిచ్చే ఆవులాంటి (చంద్రబాబు)ను వదిలేసి మీరు దున్నపోతును ఎన్నుకున్నారు. నేడు మీ తప్పు తెలుసుకుని ఆవేదన చెందుతున్నారు. అందుకే వెంటనే రాళ్లు తీసుకుని ఆ దున్నపోతును తరిమికొట్టండంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని అన్నారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావు లేదు అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఎస్విపికెహెచ్ శ్రీనురాజు,పిన్నమనేని చక్రవర్తి,తుమ్మూరి శ్రీనివాస్ రెడ్డి, నల్లూరి శ్రీనివాస్, ఉమ్మడి తేజ,అనిల్,వైస్ఎంపిపి బుర్ల దివ్య భారతి,సర్పంచ్ సునంద,ఎంపిటిసి బొడ్డపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనతోనే కూటమి ప్రభుత్వం

- ఎమ్మెల్యే నిమ్మల

### టిడిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనతోనే అధికారంలోకి రాబోయే టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం పని చేస్తుందని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం టిడిపి,జనసేన,బిజెపిఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. గాంధీ బొమ్మల సెంటర్లో క్షీరపురి టాటా ఏసీ ఓనర్స్,వర్కర్స్అసోసియేషన్, సబ్బేవారిపేట,ఆర్యపేట, లంకలకోడేరు చిన్న పేట, వాళ్లమర్రు అర్జునపేటలలో జరిగిన వేడుకల్లోనూ ఎమ్మెల్యే రామానాయుడు పాల్గొన్నారు. ముందుగా స్థానిక గాంధీ బొమ్మల సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, జనసేన జిల్లా నాయకులు బోనం చినబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్‌ఉన్నమట్ల కబర్ధి తదితరులు పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు.ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ యువత, భావితరాలు అంబేద్కర్ స్ఫూర్తితో మెలగాలన్నారు. దళిత బిడ్డ బాలయోగికి అత్యున్నత లోక్ సభ స్పీకర్, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ పున్నయ్యకు కట్టబెట్టింది టిడిపి అని గుర్తు చేశారు. గత టిడిపి ప్రభుత్వంలో ఎస్సీ సబ్ ప్లాన్, ఎస్సీ కార్పొరేషన్ లను ఎంతో సమర్థవంతంగా నిర్వహించగా వైసిపి ఐదేళ్ల పాలనలో నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఉదాహరణకు టిడిపి ప్రభుత్వంలో పాలకొల్లు నియోజకవర్గం లో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 130 కోట్లుతో అభివృద్ధి పనులు చేపట్టగా నేటి వైసిపి ప్రభుత్వం రూపాయి కూడా వెచ్చించలేదన్నారు. ఓటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తే ఎస్సీలకు రద్దు అయిన 27 దళిత స్కీములతోపాటు ఎస్సీ సబ్‌ప్లాన్, కార్పొరేషన్ పునరుద్ధరిస్తామని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు.

మాజీ ఎమ్మెల్సీ రామ్మోహన్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను అన్ని వర్గాలు మహానుభావునిగా కొలుస్తాయి అన్నారు. సీఎం అన్ని రకాలుగా ఎస్సీలను ద్రోహం చేశాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తుల మేరీ నిర్మల కుమారి, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్,రియా, పసుపులేటి జేమ్స్, ఉందిర్తి సురేష్, పెచ్చెట్టి బాబు, జీవి,బోనం నాని, కడలి గోపి, కోడి విజయ భాస్కర్, శిడగంసతీష్,బుగ్గేరవి,బాబురావు, వెంకటేశ్వర రావు, శిడగం సూరి, కొమ్ముల దినేష్, విన్నకోట గోపి,గాది చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎమ్. జగన్‌పై దాడి చంద్రబాబు నీచ రాజకీయానికి నిదర్శనం




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎన్నికలప్రచారయాత్రలోతెలుగుదేశం గుండాలు సి.ఎమ్. జగన్ మోహన్ రెడ్డిపై దాడి చేశారని ఆరోపిస్తూ వై.ఎస్.ఆర్. పార్టీ శ్రేణులు నిరసనసమావేశంనిర్వహించారు.ఆదివారం ఎమ్.ఎల్.ఏ. క్యాంప్ కార్యాలయంలో సి.ఎమ్.జగన్‌మోహన్ రెడ్డిపై దాడిని ఖండిస్తూ మాజీ ఉపముఖ్య మంత్రి ఆళ్ల నానీ,ఎమ్.పి అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ ప్రసంగించారు. నగర మేయర్ షేక్ నుర్జాహాన్, కోఆప్షన్ మెంబర్ ఎస్.ఎమ్.ఆర్.పెదబాబు,ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్లు గుడిదేశీ శ్రీనివాస్,ఎన్.సుదీర్ బాబు, కార్పొరేటర్ సుంకర చంద్రశేఖర్,ఏ.ఎమ్.సి.చైర్మన్ నెరుసు చిరంజీవి, మంచెం మైబాబు, వైఎస్ఆర్.పార్టీ కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి సమావేశం నిర్వహించారు.

ఈసందర్భంగా ముందుగా ఈ దాడిని ఖండిస్తూ 5 నిమిషాలు మౌనం పాటించారు.తదనంతరం జరిగిన సమావేశంలో మాజీ ఉపముఖ్య మంత్రి, ఎమ్.ఎల్.ఏ. ఆళ్ల నానీ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారం రావడానికి ప్రజలకు మేలు చేసే విధంగా ప్రచారంలో పోటీ పడాలే తప్పా ఇటువంటి భౌతిక దాడులు చెయ్యడం, కుట్రలు,కుతంత్రాలతో అధికారాన్ని పొందాలని చంద్రబాబు నీచ రాజకీయాలకు నిదర్శమని, ప్రజల మన్ననలు పొందుతున్న జగన్ మోహనరెడ్డి గెలుపు ఖాయమని అన్నారు.జిల్లా వైఎస్ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంయమనంపాటించాలని,శాంతియుతంగానిరసనలు తెలియజేయలే తప్పా ఎటువంటి ప్రతి దాడులు చెయ్యొద్దని ఆళ్లనానీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# రాజ్యాంగ వ్యవస్థ స్థాపన కోసం కృషి చేసిన అంబేద్కర్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** దళితుల సామాజిక, రాజకియ హక్కుల కోసం కృషి చెయ్యడమే కాక భారత రాజ్యాంగ వ్యవస్థ స్థాపన కోసం కృషి చేసిన భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిరస్మరనీయుడని మాజీఉపముఖ్యమంత్రి, ఎమ్.ఎల్.ఏ.ఆళ్లనానీ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలనుకొనియాడారు. ఆదివారం ఎమ్.ఎల్.ఏ. క్యాంప్ కార్యాలయ ఆవరణలో డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ జయంతి ఉత్సవ కార్యక్రమం రాష్ట్ర ఎస్.సి.సెల్. ప్రధాన కార్యదర్శి నూకపెయ్యి సుధీర్ కుమార్‌ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈజయంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ జయంతి కార్యక్రమంలో ఎమ్.పి. అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, మేయర్ షేక్ నుర్జాహాన్ పెదబాబు, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, ఎస్.సి.సెల్ రాష్ట్ర కార్యదర్శి మున్నుల జాన్ గురునాథ్, ఎస్.సి.సెల్ నగరాధ్యక్షులు పొలిమేర రాందాస్,డిప్యూటీ మేయర్ గుడిదేశీ శ్రీనివాస్, ఏ.ఎమ్.సి. చెర్మన్ నెరుసు చిరంజీవి, మంచెం మైబాబు,కార్పొరేటర్లు గరికపూడి జైకర్, జీజ్జరాపు విజయనిర్మల రమేష్, ఇనపకూరి జగదీష్, పాము పద్మ శ్యామ్యూల్, జె.వి.ఆర్. మాస్టర్,తోటకూర కిషోర్,పొలిమేర హరికృష్ణ, మేతర సురేష్, సొంగల సందీప్, మట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

# యజ్ఞవల్క రాజాశ్రమంలో అఖిల భారత మహాసభలు ప్రారంభం





## ప్రణవ పతాకావిష్కరణ చేసి మహాసభ ప్రారంభించిన గారపాటి చౌదరి

**పెదవేగి,మేజర్ న్యూస్ :** పెదవేగి మండలం ముందూరు క్షేత్రంలో గల యజ్ఞవల్క రాజాశ్రమ 66వ వార్షికోత్సవ అఖిలభారత మహాసభలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ప్రణవ పతాకావిష్కరణ చేసిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి మహాసభలను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన స్వామీజీలు ప్రణవ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన వేదాంత మహాసభలలో పాల్గొన్న గారపాటి చౌదరి మాట్లాడుతూ లక్షలాదిమంది ప్రాణత్యాగం, ఐదు వందల సంవత్సరాల పోరాటం,100సంవత్సరాలన్యాయపోరాటం, సాధుసంతులు చేసిన తపస్సు ఫలించడంతో అయోధ్యలో భవ్యమైన దివ్యమైన రామ మందిర నిర్మాణం కారణజన్ముడైన ప్రధాని నరేంద్రమోడీగారి ఆధ్వర్యంలో జరిగిందని, బాల రాముని విగ్రహ ప్రతిష్ట చూసే భాగ్యం కలగడం మనందరి అదృష్టం అన్నారు. మొదటి రోజు వివిధ ప్రాంతాల నుంచివచ్చినస్వామీజీలుపీఠాధిపతులు ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణ చరనానంద భారతి స్వామి మాట్లాడుతూ ఆదివారం నుండి మూడు రోజులపాటు అఖిలభారత మహాసభలను నిర్వహించడం జరుగుతుందని,ఈదివ్యకార్యక్రమమునకు వివిధ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలోరావటం జరిగింది అని, అఖండ జ్ఞానానిధులైన పీఠాధిపతులు, ఆశ్రమాధిపతులైన సాధు మహాత్ములు విచ్చేసివారి దివ్యమైన బోధనలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఏలూరు నియోజవర్గఇంచార్జ్‌రెడ్డి అప్పలనాయుడు, శ్రీ శంకరానందగిరి స్వామి, శ్రీ సత్య నందగిరి స్వామి, శ్రీమాతా శివానంద గిరి స్వామి, పెద్ద సంఖ్యలో భక్తులు తల్లి వచ్చి పాల్గొన్నారు

## డాక్టర్ అంబేద్కర్‌కు 'మండలి' చైర్మన్ మోషన్ రాజు నివాళులు





**భీమవరం, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం ఉదయం శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు గునుపూడి అంబేద్కర్ నగర్,తాడేరు మెయిన్ రోడ్డు,ప్రకాశం చౌక్ ప్రాంతాల్లో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి దళితులకు చేసిన సేవలను కొనియాడారు.

## అంబేద్కర్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

-సిఎం జగన్‌పై దాడి హేయమైన చర్య



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్ :** యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ సామాజిక వేత్త, వైసిపి యువ నాయకులు పెండ్యాల అభిషేక్ బాబు తెలిపారు. మండలంలో వాడ వాడలా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బొర్రంపాలెం గ్రామంలో పెండ్యాల అభిషేక్ బాబు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దేశంలో ఉన్న అస్పృశ్యతలను, అంటరానితనాన్ని రూపుమాపి బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి అన్నారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు పాల్పడటం రాజ్యాంగ విరుద్ధమని, ఇది హేయమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో గుండె పాండురంగ, కొనకళ్ళ సర్వేశ్వరావు, బత్తుల రమేష్,కర్రె జక్కయ్య, చిల్లర ప్రకాశరావు,కొండ్రు గాంధీ,గుండె చిట్టియ్య,ముల్కి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

ఎమ్మెల్యే డిఎన్ఆర్,ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ





**కైకలూరు, మేజర్‌న్యూస్ :** శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ ఇరువురు కలిసి కైకలూరు లోని ఎమ్మార్వో కార్యాలయం దగ్గర డా. బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్బంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. వారుమాట్లాడుతూ ముందుగా డా. బిఆర్ అంబేద్కర్ 133వ. జయంతి శుభాకాంక్షలు తెలిపి, సర్వ మానవ సమానత్వంతోనే సమసమాజ నిర్మాణం సాధ్యమని, అణగారిన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలని రాజ్యాంగ నిర్మాత డా బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పాలనసాగిస్తున్నఆశీర్వదిద్దామనికోరారు.అలాగే విజయవాడ మేము సిద్ధం సభలో జగనన్నపై రాయితో దాడి చెయ్యటం క్షమించలేనిదని రాష్ట్ర అభివృద్ధిని చూసిఓర్వలేకే ప్రతిపక్షాలు ఇలాంటి చేస్తున్నారని ఇలాంటి చర్యలను అందరు తీవ్రంగా ఖండించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, మండలం వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, ఉలిసి వసంత కుమారి, అబ్దుల్ హమీద్, జయమంగళ కాసులు,దండే రవిప్రకాష్, కూనవరపు సతీష్,సింగంశెట్టిరాము,అంబేద్కర్‌యూత్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
సోమవారం
15 ఏప్రిల్ 2024


## హైదరాబాదులో ఆత్మీయ సమావేశం



**నరసాపురం, మేజర్‌న్యూస్** :నియోజకవర్గం నుండి ఉద్యోగ, వ్యాపార రీత్యా హైదరాబాద్ లో నివసిస్తున్న జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలతో పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కళావేదిక, ప్రగతీ నగర్, హైదరాబాదు నందు ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు.రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఉమ్మడి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలనుకోరా రు. టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు, బీజేపీ ఇంఛార్జి పులపర్తి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీ కృష్ణ(చిన్న). ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ స్టార్ క్యాంపెయినర్ హైపర్ ఆది, మాజీ కేంద్ర మంత్రి ఉప్పలపాటి కృష్ణంరాజు మేనల్లుడు నరేంద్ర వర్మ , కూకట్పల్లి జనసేన ఇంఛార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, వినోద్ వర్మ నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## దేశానికి దశ, దిశా నిర్దేశం చేసిన అంబేద్కర్



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఈ దేశానికి దశ, దిశానిర్దేశం చేసిన గొప్ప రాజ నీతిజ్ఞుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోలిమేర హరి కృష్ణ అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని నగరంలో పలు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలువేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు సొంగా మధుసూదన్ రావు, చిలి వీరబాబు, జగన్, కటారి రాజేష్, చోదిమెళ్ళ బుజ్జి, మందపాటి జోజి, మేదర స్వామి, చింతాటి వెంకీ పలువురు దళిత ,బహుజన నాయకులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి విజయానికి కృషి చేయండి

### - ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో డాక్టర్ చిన్నం రామకోటయ్య



**నూజివీడు,మేజర్‌న్యూస్** : ఎన్నికలలో వైఎస్ఆర్సిపి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు చిన్నం రామకోటయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నాడు స్థానిక కనకం కళ్యాణమందిరంలో ఆర్య వైశ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నం రామకోటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ రంగానికి వినూత్న రీతిలో శ్రీకారం చుట్టిన జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశారు. విద్యా, వైద్య రంగాలలో పెను మార్పులు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నాడు నేడు పథకం కింద విద్యాలయాలను, వైద్యశాలలను సరవేగంతో అభివృద్ధి చేసి అధునాతన వైద్యసేవలను ప్రజలందరికీ అందుబాటు లో తీసుకొచ్చారని చెప్పారు. ఎన్నికలలో వైఎస్ఆర్సీపీకి ఓటువేసి ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని చేయాల్సిన బాధ్యత మనందరిపైఉందని అన్నారు.

నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు విశేష కృషి చేశారని అన్నారు. అందరికీ అందు బాటులో ఉండే వ్యక్తి ప్రతాప్ అప్పారావు అనిఆయన విజయా నికి మనందరం సైనికుల్లా పనిచేయాలని కోరారు.ప్రతాప్ అప్పారావును లక్షఓట్ల మెజార్టీతో గెలిపించాలనిపిలుపు నిచ్చారు.

ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరించేందుకు వైయస్ఆర్సీపీ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు నారాయణ గోపికృష్ణ, వనమా వెంకటేశ్వర రావు, చిన్నం శ్రీనివాసరావు, మిరియాల కృష్ణ కిషోర్, ఎండూరి కిషోర్, కుక్కడకు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నరసాపురం మండలంలో అంబేద్కర్ జయంతి వేడుక



**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్:**మండలం లోని పలు గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ఆదివారం మల్లవరం, కొప్పర్రు, చిట్టవరం, సరిపల్లి, నవరసాపురం, రుస్తుం బాధ, సీతారాంపురం తదితర గ్రామాల్లో సర్పంచులు ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు గ్రామాల్లో అంబేద్కర్ నిలువెత్తు చిత్రపటాలతో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ మహోన్నతమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ భారతదేశానికి అందించారు అన్నారు. కార్మికులు, మహిళలు, దళితుల అభ్యున్నతి కోసం రాజ్యాంగంలో ఎన్నో చట్టాలను ఏర్పాటు చేశారన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు ఇవ్వాలని అంబేద్కర్ నిర్దేశించారు అని తెలిపారు. ప్రపంచంలోనే అనేక దేశాల్లో అంబేద్కర్ విగ్రహాలు, ఆయన రచించిన పుస్తకాలతో లైబ్రరీలు కొనసాగుతున్నయని అన్నారు. మల్లవరంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సంది సుజాత, ఎంపీటీసీ ఇంజటి మేరీరత్నం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలు వేసినివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో పులకండం మాధవరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. కొప్పర్రు లో సర్పంచ్ నల్లి వరలక్ష్మి, సరిపల్లిలో సర్పంచ్ ఇదసురేష్‌బాబు, చిట్టవరంలో సర్పంచ్ తాడి లక్ష్మణరావు,గొంది గ్రామంలో సర్పంచ్ అంజిబాబు, రుస్తుం బాధలో సర్పంచ్ బందెల భారతి, సీతారాంపురంలో సర్పంచ్ దొండపాటి వెంకట్ తదితరులు అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమాల్లో నల్లి జేమ్స్,గమ్మిడి మధుబాబు, రాజ్ కుమార్, మైలాబత్తుల కృష్ణంరాజు బందెల రవీంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు





**నర్సాపురం,మేజర్ న్యూస్:**భా రతరాజ్యాం గనిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వారి 133వ జయంతి సందర్భముగా మునిసి పల్ కార్యాలయంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి కమీషనర్ డాక్టర్ కె.వేంక టేశ్వరరావుపూలమాలలువేసినివాళులు అర్పించారు. ఈ సందర్భముగా కమిషనర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచనలో అంబేద్కర్ కీలకపాత్ర వహించారని, ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని రూపొందించారు అన్నారు. రెండు సంవత్సరాల 11 నెలల 20 రోజులపాటు ఎంతో శ్రమించి, ఆరు దేశాలలో జరిగిన కార్మిక ఉద్యమాలు తదితర విషయాలను పరిగణలోకి తీసుకుని భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపొందించారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నానాజీ, ఆనంద్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీడీవో పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోసురేష్, వీరభద్ర రావు, పంచాయతీ విస్తరణ అధికారి ఆంజనేయ శర్మ, శ్రీరామ్, వాసుతదితరులు పాల్గొన్నారు. గృహ నిర్మాణ శాఖ, సబ్ కలెక్టర్ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకఘనంగా నిర్వహించారు.

### ముఖ్యమంత్రి జగన్‌పై దాడి చేయడం అమానుషం

#### ఎంఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ



**కైకలూరు, మేజర్‌న్యూస్** : రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రోడ్ షో కి ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి తెలుగుదేశం పార్టీ ఓర్వలేక.. చంద్రబాబు కూటమికి జనం రావటం లేదని మళ్లీ ఓడిపోతానని భయంతో బాబు ఇటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నాడని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బస్సు పైనుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న సమయంలో అత్యంత వేగంగా జగన్ కనుబొమ్మకు తాకిన రాయి. కావాలని క్యాట్ బాల్ తో దాడి చేశారని రాజకీయాల్లో జగన్ ని ఎదుర్కోలేక భౌతికంగా దాడులకు దిగటం దారుణమనన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి జీర్ణించుకోలేక ఇలాంటి దాడులకు దిగటం అమానుషం అని ఆయన ఖండించారు. త్వరలోనే తెలుగుదేశం పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదని జయమంగళ వెంకటరమణ తెలిపారు.

### పెద్ద పేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** స్థానిక 16 వార్డ్ పెద్దపేట లో బడుగు బలహీన వర్గాల మహనీయుడు న్యాయవాది. ఆర్థిక శాస్త్రవేత్త సంఘ సంస్కర్త రాజ్యాంగ శిల్పి డా.బాబాసాహెబ్ అంబ ేద్కర్ జయంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన గుడాల శ్రీహరి గోపాలరావు, రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబెర్ చెల్లె ఆనంద ప్రకాష్ , వైసీపీ సీనియర్ నాయకులు గుణ్ణం నాగబాబు , మాజీ డీసీఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ , జడ్పీటీసీ గుంటూరి పెద్ది రాజు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పాలకొల్లును అభివృద్ధి చేసింది

#### రామానాయుడు డాక్టర్ బాబ్జి



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు ప్రముఖ స్వతంత్ర సమరయోధులు మాజీఎమ్మెల్యేఅద్దేపల్లి సత్యనారాయణమూర్తి జయంతోత్సవం నిర్వహించారు,

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి పాల్గొని ఆర్యవైశ్యులు వారు చేసుకునే వ్యాపారంలో ఎంతో కొంత సేవా కార్యక్రమాలకు ఖర్చు పెట్టడం ఆనందదాయకం అన్నారు, రామానాయుడు ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి పాలకొల్లు రూపురేఖలు మార్చారని డాక్టర్ బాబ్జి అన్నారు, అనంతరం డాక్టర్ బాబ్జికి,మాజీఎమ్మెల్యేవర్గాల ఉషారాణిల కు సత్కారాలు చేశారు,

# జగన్మోహన్ రెడ్డిపై దాడి అమానుషం

### ఐటి వింగ్ జిల్లా అధ్యక్షులు సుమన్



**నర్సాపురం,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేమంతా సిద్ధం బస్సు యాత్ర లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీల నేతలు భౌతిక దాడులు చేయడం దుర్మార్గం అని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమగోదావరి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు బుడితి సుమన్ కుమార్ అన్నారు. ఆదివారం నర్సాపురంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్యవాదులందరూ ఇటువంటి దాడులను ప్రతిఒక్కరు ముక్తకంఠంతో ఖండించాలని, ఇటువంటి దాడులు భావితరాలకు అత్యంత ప్రమాదకరం అని అన్నారు.నలభై ఏళ్లు రాజకీయ అనుభవం ఉండి సుధీర్ఘ కాలం పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఇటువంటి దాడులను ఖండించకపోగ వ్యంగంగా మాట్లాడడం చంద్రబాబు వ్యక్తిత్వం ఏంటో స్పష్టంగా తెలుస్తుంది అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజాబలం ఉన్నంత వరకూ ఎంతమంది ఎన్ని కుట్రలు చేసిన జగన్ ప్రభంజనాన్ని అడ్డుకోలేరని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఓర్పు సహనం ఎక్కవ అని, ఆయన బాటలోనే రాష్ట్రంలోవైయస్ఆర్‌కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ సంయవనం పాటిస్తున్నారని, ఇటువంటి దాడులు పునరావృతం అయితే పరిస్థితి వేరుగా ఉంటుందని సుమన్ హెచ్చరించారు.రాష్ట్రంలో సంక్షేమ పథకాలు వరద పారించి ప్రతి పేద కుటుంబాలలో చిరునవ్వులు చిందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే మళ్ళీ పట్టం కట్టడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ లను రాష్ట్రం నుండి ప్రజలు తరిమికొట్టే రోజులు అత్యంత దగ్గరలోనే ఉన్నాయి అని సుమన్ అన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభివృధి జై భీమ్ రావ్ భారత్‌పార్టీకే సాధ్యం

### నరసాపురం ఎంపీ అభ్యర్థి ఓలేటి నాగేంద్ర కృష్ణ



**పెనుగొండ,మేజర్ న్యూస్:** జై భీమ్ రావ్ భారత పార్టీ నాయకులు మీడియా సమావేశం లో నరసాపురం ఎంపీ అభ్యర్థి ఓలేటి నాగేంద్ర కృష్ణ, ఆచంట ఎమ్మెల్యే అభ్యర్థి కాకి శ్యామ్ కుమార్, తణుకు ఎమ్మెల్యే అభ్యర్థి శాఖ సురేష్, మాట్లాడుతూ జై భీమ్‌రావుభారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ నాయమూర్తి జాడశ్రావణ్ కుమార్ మమల్ని గుర్తించి అభ్యర్థిగా ప్రకటించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలు పెట్టిన తన సొంత లాభాలకే తప్ప ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏ పార్టీ అమలు చేయలేదు.మా పార్టీ రాజ్యాంగమే ప్రమాణికంగా దశ దీవెనలు అనే మేనిఫెస్టోని ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలకు అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా, రాబోయే తరానికి ఒక నూతన సృష్టిగా తయారుచేస్తాం. మా పార్టీ అధిష్టానం వ్యవస్థాపకులు జడ స్రావణ్ కుమార్ ప్రవేశపెట్టిన నియమ నిబంధనలకు కట్టుబడి ప్రజల కోసమే ధ్యేయంగా పనిచేస్తాం. మే 13న జరగబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును కోర్టు గుర్తుకే వేసి గెలిపిస్తారని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జై భీమ్ రావ్ భారత్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విభిన్న మతాల పవిత్ర గ్రంథం రాజ్యాంగం

### మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్





**కైకలూరు,మేజర్‌న్యూస్:**కైకలూరు నియోజక వర్గంనాలుగు మండలాలలోనిగ్రామాల్లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కైకలూరు లోని తాలూకా సెంటర్లోభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.ఆంబేద్కర్ 133 వ. జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

తెలుగుదేశం పార్టీ- జనసేన పార్టీ - భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ మన దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించడంలో అంబేద్కర్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. దేశంలో దళితులు బహుజనులు పడుతున్న బాధలను ప్రత్యక్షంగాఅనుభవించిన అంబేద్కర్ బాగా చదువుకొని ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని అన్నారు.

దేశంలోని విభిన్న మతాల ప్రజలకు పవిత్ర గ్రంధాలుఉన్నట్టే 140 కోట్ల మంది భారతదేశ ప్రజలకు పవిత్ర గ్రంథంరాజ్యాంగమని అటువంటి మహోన్నత రాజ్యాంగాన్ని పరిరక్షించడమే మనమంతా అంబేద్కర్‌కుఅర్పించే ఘనమైన నివాళిఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్మెత్స త్రినాథ్ రాజు,నియోజకవర్గ టిడిపి యస్.సి సెల్ అధ్యక్షులు తేరా రమేష్,పట్టణ టిడిపి అధ్యక్షులు యమ్.డి జానీ, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ, బిజెపి నాయకులు వేంపాటి విష్ణు, వాసిపల్లి సతీష్ ఖన్నా, కారేరాజు,కురెళ్ళ ఏడుకొండలు,పి.రాధకృష్ణ, పాల్గొన్నారు.

# భీమడోలులో అగ్నిమాపక వారోత్సవాలు



**భీమడోలు, మేజర్‌న్యూస్:** అగ్ని ప్రమాదాలతో నష్టపోవటం కన్నా వాటి నివారణకు తీసుకొనే ముందస్తు తీసుకునే రక్షణ చర్యలు సత్ఫలితాలను ఇస్తాయని భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ యలమర్తి రవీంద్ర కుమార్ అన్నారు. భీమడోలు ఫైర్ ఆఫీసర్ జినాగరాజుఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు అగ్నిమాపక కేంద్రం వద్దఆదివారంప్రారంభమయ్యాయి.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యలమర్తి రవీంద్ర కుమార్ తొలుత అగ్ని ప్రమాద అమరవీరులకునివాళులను సమర్పించారు. వారి సంస్కరణార్థం రెండు నిమిషాలు పాటు సభికులతో కలిసి మౌనం పాటించారు. ఆ తర్వాత అంబేద్కర్ జయంతిపురస్కరించుకొనిఆయనచిత్రపటానికి పూలమాల వేసి సత్కరించారు. ఆ తరువాత అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాల ను అగ్నిమాపకకేంద్రసిబ్బందితోకలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రం సిబ్బంది అందజేస్తున్న సేవలను కొనియాడారు.

ఆ తర్వాత ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు.అగ్నిమాపక కేంద్రం అధికారి జి నాగరాజు తమ శాఖ అందిస్తున్న సేవలు, దానికోసం వినియోగించే పరికరాల గురించి ముఖ్యఅతిథికి తెలియజేశారు. చివరిగా విద్యార్థులు , ప్రముఖులు భాగస్వామ్యంతో అగ్నిమాపక వారోత్సవాల ర్యాలీని నిర్వహించారు. వారితో కలిసి భీమడోలు జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీలో ముఖ్యఅతిథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అగ్ని ప్రమాదాలు నివారణ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు.ఈమేరకుసహాయసహకారాలు అందించేం దుకు సిద్ధంగా ఉన్న అగ్నిమాపక కేంద్రం సేవలను వినియోగించు కోవాలని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఫైర్ ఆఫీసర్ జి .నాగరాజు మాట్లాడుతూ,తమ కార్యాలయ పరిధిలో గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరం అగ్నిప్రమాదాల సంఖ్య తగ్గిందన్నారు. కార్యాలయానికి గత సంవత్సరం 68 కాల్స్ వచ్చాయని, ఈ మేరకు తమ సిబ్బంది హాజరై సుమారు కోటి రూపాయల విలువగల ఆస్తిని కాపాడారని , అగ్ని ప్రమాదాల్లో 26.16 లక్షల రూపాయల విలువ గల ఆస్తి నష్టం జరిగిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆదుకోవాలని కోరుతూ 8 కాల్స్ రాగా వీటిలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిన ఒక వ్యక్తి కాపాడమని, ఐదుగురు చనిపోయారని, దిగుడు బావులలో పడ్డ రెండు పశువులను ప్రాణాలతో రక్షించామని తెలిపారు. సహాయ ఫైర్ ఆఫీసర్ నాగబాబు మాట్లాడుతూ, అగ్రిమాపక మాపక వారోత్సవాల ప్రాముఖ్యత , ఇతర అంశాల గురించి వివరించారు.

### మొగల్తూరు మండలంలో అంబేద్కర్ జయంతి



**మొగల్తూరు,మేజర్‌న్యూస్ :**పేరుపాలెం నార్త్, తెన్నేటి వారి పేటలో భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా గ్రామ పెద్దలు తెన్నేటి శ్రీను, రాంబాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభ జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ జిల్లా ప్రతినిధి తెన్నేటి సురేష్ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నర్సాపురం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్,మొగాల్తూరు సబ్ ఇన్స్పెక్టర్, ఎమ్మార్పిఎస్ఎస్ నాయకులు తెన్నేటి ఏసుబాబు మాదిగ, శేఖర్మ బాబు మాదిగ, చెట్టుం చిట్టిబాబు మాదిగ, గ్రామ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొగల్తూరు మండలంలోని పలు గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, దళిత నాయకులుపాల్గొన్నారు.

## జగన్‌పై దాడి ప్రతిపక్షాల కుట్ర




**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్** : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద జరిగిన దాడిపై మాట్లాడిన ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ ఆథారిటీ వైస్ ఛైర్మన్ వడ్డీ రఘురామ్ నాయుడు ఖండించారు. ఈ ఘటన రాష్ట్రానికి ఒక చీకటిరోజు అని ఇటువంటి చర్యలను ప్రోత్సహిస్తున్న వ్యక్తులపై కఠిన చర్య తీసుకోవాలంటూ ఉన్నతాధికారులను కోరారు. జగన్మోహన్ రెడ్డికి ఒక సునామీ లాగా అందుతున్న ప్రజాదరణ చూడలేక ఓటమి భయంతో తెలుగుదేశం జనసేన నేతలు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని ప్రతిపక్షాలపై ఘాటుగా ఆరోపించారు. ఎంతమంది ఎన్ని కుయుక్తులు పన్నిన ఏమి చేయలేరు. ఇప్పుడు చేసిన దానికి రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారని వడ్డీ రఘురామ్ నాయుడు అన్నారు.

### భీమడోలు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద చట్టబద్ధ గ్రామసభ



**భీమడోలు, మేజర్ న్యూస్** : ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగు ణంగా నిర్వహిస్తు న్న చట్టబద్ధ గ్రామసభను విజయవంతం చేయాలని భీమడోలు గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్ ఠాగూర్ కోరారు. భీమడోలు పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని చట్టబద్ధ గ్రామసభను ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ పి. సునీత మాన్సింగ్ అధ్యక్షత వహించారు. అనంతరం గ్రామసభను గ్రామపంచాయతీ కార్యదర్శి కొనసాగించారు. దీనిలో భాగంగా ఏ విధమైన తీర్మానాలను చేయలేదు. ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రభావితం చేసే అంశాలు చర్చకు రాలేదు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి స్వీప్ కార్యక్రమ ప్రాధాన్యత గురించి వివరించారు. పోలింగ్ సందర్భంగా ఓటర్లు పూర్తిస్థాయిలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కళాజాత కార్యక్రమాలు ఇప్పటికే భీమడోలులో పూర్తి అయిన నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభ సందర్భంగా వాటిని ఏర్పాటు చేయలేదని తెలిపారు.

### పట్టణంలో నాయకర్ సతీమణి ప్రచారం



**నర్సాపురం,మేజర్ న్యూస్** :తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి బొమ్మిడి నాయకర్‌ని గెలిపిం చాలని కోరుతూ వారి సతీమణి సునీత 8,9వార్డులలో ఇంటింటా ప్రచార నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ ఈ కార్యక్రమంలో ప్రజా సమస్యలు అడిగితెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శికొల్లు పెద్దిరాజు,జక్కం శ్రీమన్నారాయణ, కొప్పాడ రవీంద్ర ఠాగూర్, సంకు భాస్కర్‌నాయుడు, మల్లాడి మూర్తి,కోటిపల్లి వెంకటేశ్వరరావు,పోలిశెట్టిసాంబ,కొణిదలశ్రీను,పెద్ద సింగమని,గౌరీ శంకర్, మల్లాడి శ్రీను, కొప్పడి అనంత,మల్లాడి బాలు, పోత బత్తుల శ్రీనివాస్, భూపతినరేష్,అడ్డాలరమేష్, నాయకులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతమైన వేడుకలు నిర్వహించండి - బొడ్డు నోబుల్



**మండవల్లి, మేజర్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల్ని ఆదర్శవంతంగా నిర్వహించాలని దళిత నేత , కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ కోరారు. పలు చోట్ల అంబేద్కర్ జయంతి వేడుకలులో పాల్గన ఆయన నియోజకవర్గంలో అధిక శాతం ఉన్న దళితుల్లో చిచ్చు పెట్టాలని కొన్ని రాజకీయ పార్టీల నాయకులు దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటికే న్యాయస్థానాలు అంబేద్కర్ జయంతి వేడుకలకు అవాంతరాలు సృష్టించ వద్దని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ప్రశాంత వాతావరణంలో జయంతి వేడుకలు జరుగుతాయన్నారు. యువకులు అంబేద్కర్ ఆశయాలను పాటించాలని ఆయన పిలుపు నిచ్చారు. రాజకీయ నేతల కుతంత్రాలు పసికట్టాలన్నారు. అధికారులు, పోలీసులు కూడ దళిత యువతను ఆంక్షల పేరుతో వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని ఆయన తెలిపారు.

## సీఎంపై దాడి మరో కోడి కత్తి డ్రామా : జనసేన ఇన్చార్జి బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** ఆపద్ ధర్మ ముఖ్యమంత్రి మీద దాడిని కూటమి తరుపున ఖండిస్తున్నాం. అనేక వేలమంది పోలీసుబలగాల నడుమ సాగుతున్న యాత్రలో ఇటువంటి చర్యలకు పాల్పడిన వ్యక్తిని గుర్తించలేకపోవడం నిఘా వర్గాల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. ఎన్నికల సమీపిస్తున్నాయి. అంటే ఓ కోడి కత్తి కేసు బాబాయ్ హత్య కేసు వంటివి జగన్మోహన్ రెడ్డికి అలవాటుగా మారింది. బహుశా ఇది కూడా అలాంటిదేమో ఆ కోణంలో కూడా అధికారులు సమాచారం సేకరించాలని ప్రజలు కోరుకుంటున్నారని జనసేన ఇన్చార్జి బొలిశెట్టి అన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుక



**మండవల్లి,మేజర్‌న్యూస్:** రాజ్యాంగనిర్మాత,ప్రపంచమేధావి, బోధిసత్యుడు, విశ్వవైతాళికుడు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ భావ జాలమే నేటి భారతదేశానికి ఆదర్శనీయమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసోసియేషన్‌అధ్యక్షుడుకే. శాంతరాజు,సామాజికకార్యకర్త ఎల్. ఎస్. భాస్కరరావు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసోసియేషన్ మండవల్లివారి ఆధ్వర్యంలో మండవల్లిలో బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి,అమ్మ రమాబాయి చిత్రపటానికి పూమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్‌ఆర్సిపిఅభ్యర్థిదూలం నాగేశ్వరరావు, బిజెపిఅభ్యర్థి కామినేని శ్రీనివాసస్,బిఎస్పి అభ్యర్థి మన్నేపల్లి నాగేశ్వరరావు,ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్,ఏఎంసీ చైర్మన్ చేయబోయిన వీర్రాజు గుమ్మడి వెంకటేశ్వరరావు,మండవల్లి సర్పంచ్ మెండ ఝాన్సీ,ప్రత్తిపాడు సర్పంచ్ ఏసేపురాజు తదితరులు విడివిడిగా పాల్గొని మాట్లాడుతూ భిన్నమతాలు,సంస్కృతులు వేషభాషలుగల అతి పెద్ద భారతదేశంలో ప్రజలంతా ఐక్యంగా ఉండి ప్రజాస్వామ్యం కొనసాగించే విధంగా అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని బాబా సాహె బ్ అందించారని దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. నేడు రాజ్యాంగ వ్యవస్థని,ఎన్నికల ప్రక్రియను ధ్వంసం చేసే ప్రమాదం ఉందని ఇది అంబేద్కర్ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. రాజ్యాంగాన్ని రూపొందించడంలో అంబేద్కర్ ఎంతగానో శ్రమించారు, దేశాభివృద్ధికి రాజ్యాంగమే దిక్సూచిలాంటిదని పలువురు పేర్కొన్నారు. రాజ్యాంగం అంటే కేవలం ప్రభుత్వ విధానాలు,శాసన సభల రూపకల్పనే కాదు కోట్లాది పీడితప్రజల ఆశయాలకు ప్రతిబింబం అని,రాజ్యాంగాన్ని నూటికి నూరుశాతం అమలు పరచుకోవడం ద్వారా అందరూ అన్నింటిలో సమానంగా ఎదగ కలుగుతారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాగోలు అభిష, కె రవి వరప్రసాద్,డి.వినోద్ కుమార్, గోరింక గాంధీ,ఎం.రాజేష్ బాబు,జి.వివేక్,గాలి నాగయ్య, ఎం.సైమన్ జాబత్తిన విజయ్,సిహెచ్ ఐజక్,మెండ సురేష్ బాబు తదితర కార్యవర్గ సభ్యులుపాల్గొన్నారు.

## మహిళలకు ఓటు హక్కు కల్పించిన డా.బి.ఆర్ అంబేద్కర్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** మహిళలకు ఓటు హక్కు కల్పించడంతోపాటు, ప్రభుత్వ రంగాల్లో కుల మతాలకతీతంగా మహిళ ప్రసూతి సెలవులు ప్రవేశపెట్టిన ఘనుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారని,ఏలూరు జిల్లా ఎస్సీ,ఎస్టీ మహిళా జేఏసీ అధ్యక్షురాలు తాళ్లూరి రాణి అన్నారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్లు అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్‌కి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ సామాన్య పేద కుటుంబంలో జన్మించి దేశ అత్యున్నత శిఖరాలకు ఎదిగి ఒదిగిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని నేటి యువత అంతా ఆయన్ని ఆదర్శంగా తీసుకుని, ఆయన ఆశయ సాధనలో లక్షలాదిగా, కోట్లాదిగా భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎస్సీ,ఎస్టీ జేఏసీ మహిళలు పాల్గొన్నారు.

## ప్రపంచ ప్రథమ శ్రేణి మేధావి అంబేద్కర్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు ఎస్సీ, ఎస్టీ బహుజన రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షులు ఎం అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రథమ శ్రేణి మేధావి, మానవ హక్కుల ప్రధాత, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో అతిధులుగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు మేతర అజయ్ బాబు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అజయ్ బాబు మాట్లాడుతూ "భారతదేశంను దశా దిశా మార్చిన గొప్ప వ్యక్తి, నవ భారత రాజ్యాంగాన్ని భారత ప్రజలకు సమానంగా అందించిన గొప్ప సంస్కర్త అన్నారు. కరుణోదయ మానసిక విభిన్న ప్రతిభావంతుల పాఠశాల చైర్మన్ డోమినిక్ మాట్లాడుతూ అంబేద్కర్ ప్రజాస్వామ్య విలువలను పటిష్టంగా రాజ్యాంగం ద్వారా ఒకే విలువ ఒకే ఓటు అందించారు ప్రజలందరికీ మానవ హక్కులు కల్పించిన ప్రధాత ఆయన ఆశయ సాధనకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.అశోక్ కుమార్, మెల్లిపాక వెంకన్న,బొద్దుల వేణు,బాలరాజు,సోషల్ వర్కర్ నాగరాజు, రత్నబాబు, ధనలక్ష్మి, ఏసమ్మ, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు చింతమనేని నివాళులు



పెదవేగి,మేజర్‌న్యూస్ : దుగ్గిరాల క్యాంప్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి చింతమనేని ప్రభాకర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త డా.బి.అర్ అంబేద్కర్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బి.అర్ అంబేద్కర్‌చిత్రపటానికి జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాది,ఆర్థిక శాస్త్రవేత్త,రాజకీయ నేత,సంఘ సంస్కర్త అని వారు అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగశిల్పిఅని. వారుకొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి. హెచ్.డి., లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడు. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడు. మొదట్లో న్యాయవాదిగా,అధ్యాపకుడిగా,ఆర్థిక వేత్తగా పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ జి స్వరూపా రాణి,ఎస్సి ఎస్టి డిఎస్పీ, ఏఆర్ డిఎస్పీ శ్రీహరి రావు,డి.సి.అర్.బి ఇన్స్పెక్టర్ ఎం సుబ్బా రావు ఏలూరు ట్రాఫిక్‌ఇన్స్పెక్టర్‌కాగితపు శ్రీనివాసరావు, ఏ.ఆర్,అర్. ఐపవన్‌కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం జగన్ పై దాడి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే

### ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న



**ఏలూరు, మేజర్ న్యూస్:** విజయవాడలో సీఎం జగన్మోహన్ రెడ్డి సిద్ధం బస్సు యాత్రలో ఉండగా రాళ్లతో దాడి చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి కి సిద్ధం బస్సు యాత్రలో వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ఇంత దారుణానికి ఒడిగట్టాయని అన్నారు.

## సామాజిక సమానత్వం, భారత దేశ అభ్యున్నతే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయం




**పెనుగొండ,మేజర్‌న్యూస్:** స్థానిక సీకేపీ డాక్టర్ కేఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జాతీయ సేవా పథకం ఏర్పాటుచేసిన 134 అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి.వి.అప్పారావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. నవభారత రాజ్యాంగ నిర్మాత స్వతంత్ర సమరయోధుడు ప్రపంచ మేధావి దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అలాంటి మహానుభావుడిని స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఆ రోజుల్లో అంబేద్కర్ జీవితం సామాజిక అసమాన పరిస్థితులు చాలా అవరోధాలు ఎదుర్కొన్నా కృషి పట్టుదలతో అంబేద్కర్ అనేక డిగ్రీలను సంపాదించడమే కాకుండా అనేక దేశాలకు వెళ్లి బారిష్టర్ ఎకనామిక్స్ లో కూడా ఎంతో జ్ఞానం సంపాదించారని ఆయన జ్ఞానం సంపాదించటమే ముఖ్య ఉద్దేశం గా పెట్టుకొని ప్రతి విషయంపై పట్టు సాధించే వారని అలాంటి మహానుభావుడు భారతదేశానికి గర్వకారణం అని వాఖ్యానించారు. సామాజిక సమానత్వం భారత దేశ అభ్యున్నతే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయమని వివరించారు. అనంతరం పివైకృపావరంమాట్లాడుతూ అస్పృశ్యతను రూపుమాపటంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి దళితుల సమానత స్థాపించడంలో అంబేద్కర్ సిద్ధహస్తుడని భారతదేశానికి చేసిన సేవలు ఎంతో విలువైనవని వివరించారు. అనంతరం కళాశాలలోని డిగ్రీ లైబ్రరీలో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ రామ్ జిఅంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఆఫీస్ సూపరిండెంట్ సంకురాత్రి సూర్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ రాయవరపు శ్రీనివాసు, నేమాని శ్రీనివాస్ వాసుదేవరావు, ఎన్.ఎస్.ఎస్ అధికారులు ఆర్ఎన్ .శ్రీనివాసు, పి.వీరయ్య, టి.దివాకర్, తెలుగు అధ్యాపకులు సురేష్ బాబు ,మహేష్ నాన్‌టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## అధికారమిస్తే ప్రత్యేక హోదా ఇస్తాం



**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్:** అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కావూరి లావణ్య, దువ్వెల సృజన తెలిపారు. ఆదివారం వారు స్థానిక భగత్ సింగ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ విజయం కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు ఖాయం అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు ఇస్తామని, రైతు రుణమాఫీ, కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య, వికలాంగులకు రూ 6వేలు పింఛన్, రైతుకు మద్దతు ధర, ఉపాధి హామీ వేతనం పెంపు, అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి, వేడుకలు



**ఆగిరిపల్లి మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి, వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన అగిరిపల్లి లోటీడీపి కార్యాలయంలోతెలుగు దేశం,జనసేన, బిజెపి మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఆర్థికవేత న్యాయ కోవిదుడు సమ సమాజ స్థాపనకు నిరంతరం పరితపించిన కర్మయోగి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రపక్షాల నాయకులు మాట్లాడు తూ బడుగు, బలహీన వర్గాలకు అంబేద్కర్ చేసిన సేవలను కొనియా డుతూ,ఈ సమాజంలో బడుగు, బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం, అంబేద్కర్ అడుగుజాడల్లో నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఆరేపల్లి శ్రీనివాసరావు ఆగిరిపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పామర్తి నరసింహారావు బిజెపి మండల అధ్యక్షులు కొవ్వలి బాబురావు రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నూతల పార్టీ నాగభూషణం మండల తెలుగు యువత అధ్యక్షుడు రాజు, ఆగిరిపల్లి గ్రామ సర్పంచ్ చౌటపల్లి విక్టర్ బాబు, తెలుగుదేశం, బిజెపి, జనసేన మిత్రపక్షల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు రాజ్యాంగ ప్రధాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** రాజ్యాంగ ప్రధాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడని వైసీపీ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ భిక్షాలు పేర్కొన్నారు. బీజేపీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్, టీడీపీ నాయకులు కొడాలి వినోద్, దళిత నాయకులు, పలు పార్టీ నాయకులు ముదినేపల్లి సెంటర్లో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జాతికి, దళిత, బహుజన, గిరిజన, బిసి, మైనార్టీలకు అందించిన సేవలను కొనియాడారు. నేటి యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థితికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, దళిత నాయకులు పాగోలు విజయ్ సాగర్, భూపతి రవీంద్ర, సోమల వరప్రసాద్, గండేపూడి రవిశంకర్, మత్తె బాలరాజు,వజ్రజ్యోతి,ఈడే శ్రీనివాసరావు అంబేద్కర్ యూత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ పవిత్ర మాసం: అంబేద్కర్ అందరివాడు



**ఏలూరు, మేజర్ న్యూస్ :** బహుజన సేన ఆధ్వర్యంలో సంఘ వ్యవస్థాపకులు మత్తే బాబి అధ్యక్షతన స్థానిక విజయ విహార్ సెంటర్ బహుజన సేన ప్రధాన కార్యాలయంలో ఆదివారం భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తే బాబి మాట్లాడుతూ ఏప్రిల్ నెల అతి పవిత్ర మాసంగా వర్ణించారు. ఈ నెల 5వ తేదీన బాబు జగజీవన్ రామ్ జయంతిని,అదేవిధంగా 11వ తేదీ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, 14న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పవిత్ర మాసంగా ఎస్సీ, బీసీ, మైనారిటీలు,గిరిజనులు, సమాజ సేవకులు, జరుపుకుంటామని తెలిపారు. మహనీయులు ఎప్పుడూ కూడా ఒక కులం కోసం, మరొక మతం కోసం పోరాటం చేయలేదని సమాజంలో ఎవరైతే పీడిత వర్గాలుగా ఉన్నారో వారి హక్కుల కోసం, వారి జీవితాల విలువల కోసం పోరాటం చేశారన్నారు. అంబేద్కర్ విషయానికి వస్తే పీడత తాడిత ప్రజల హక్కుల కోసం పోరాటం చేసి ఆ పోరాటంలో భాగంగా భారతదేశానికి అతిపెద్ద లౌకిక ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని ఈ దేశానికి అందించారన్నరు. అంబేద్కర్ ఒక ఇంజనీర్ గా, ఒక ఆర్థిక వేత్తగా, న్యాయశాఖ మంత్రిగా, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సేవలు ఆయన చేశారన్నారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలువురు వక్తలు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాజు మాస్టర్, కోటే శామ్యూల్, గాజుల బాజీ, రాజు యాదవ్, మావూరి పరమేశ్వరరావు,ఎరికిపాటి విజయ్,ఏలేటి మనోజ్,పిట్టా రాహుల్,డోలా శాంతి,మత్తే కుమార్,బెజ్జం చిరంజీవి,కె నవీన్ కుమార్,దాసరి అబ్బులు,నాయుడు,పి శ్యామ్ తంబి,గొల్ల కిరణ్,నూక పెయ్యి కార్తీక్,ఎం ఇస్సాకు,దాసి వంశీ, మత్తే హిమాన్స్ కౌశిక్,మత్తే షణ్ముఖ ప్రియా, మత్తే సత్య జయ కుమారి ఎంపిటిసి పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం గాజులు బాజీ మత సామరస్యం లో భాగంగా పవిత్ర ఖురాను, ఖర్జురం ఎస్సి,ఎస్టీ,బిసి క్రైస్తవ మైనారిటీ నాయకులకు అందించారు.

## విశ్వజ్ఞాని బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్





ఏలూరు,మేజర్‌న్యూస్ : స్థానిక కొత్త బస్‌స్టాండ్ సమీపంలో కర్ణా శ్రీనివాసరావు (కిల్లీ కొట్టు శ్రీను)ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి వందలాది మంది కి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నవసమాజ్ సొసైటీ చైర్మన్ నేతల రమేష్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారం సాకారం చేయడానికి ప్రతీ ఒక్కరూ ప్రతిన పూనాలని కోరారు. ఎలక్ట్రానిక్ మీడియా ఏలూరు జిల్లా అధ్యక్షులు శింగవరపు సంజయ్ కుమార్,సోషల్ వర్కర్ యారం విజయ సునీల్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తవేరా వాహన డ్రైవర్స్ సంక్షేమ సంఘం నాయకులు డల్లి దుర్గా రావు రొంగల జగదీష్ మరియు కర్రి వేణు గోపాల రావు మల్లిమొగ్గల కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేతల రమేష్ బాబుకు శింగవరపు సంజయ్ కుమార్‌కు యారం విజయ సునీల్‌కు చిరు సత్కారం చేసారు.

# వాడవాడలా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** డాక్టర్‌బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను జీలుగుమిల్లి మండలంలో జీలుగుమిల్లి, దర్భ గూడెం గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు దర్భ గూడెంలో ప్రెసిడెంట్ కుమ్మరపల్లి ప్రకాశం, బాబు జగ్జీవన్ రావ్ ప్రెసిడెంట్ కలపాల రాము మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలను కొని ఆడుతూ ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కుల వలనే దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నామనీ ఈ రాజ్యాంగమే లేకపోతే మన బతుకులు మారేవి కావన్నారు. సింబల్ ఆఫ్ ఈక్వాలిటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందుకే ప్రపంచంలో ఏ ఒక్కరికి దక్కని గౌరవం అంబేద్కర్ సొంతమని అందుకే ఆయన అందరివాడు అయ్యారని అన్నారు. రాజ్యాంగం పరిరక్షణ కోసం పని చేయాలని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం గ్రామంలో 500 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి అంబేద్కర్ యూత్ అధ్యక్షులు తలారి సతీష్, బొంతు రాంబాబు సిద్దేశి వెంకటేశ్వరరావు మానుకొండ మాధవ్ బొంతు వెంకటేశ్వరరావు పేద గొర్ల సాయి వేణు సర్పంచ్ సున్న ఉషారాణి ఎంపీటీసీ సున్నం సురేష్, ఎంపీటీసీ కంచర్ల సుధారాణి, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆదూరి రాంబాబు, పి.సత్తయ్య, తగరంనాగు, దాసరి రవి, గుర్రం సుధాకర్, వెంకటరత్నం, కర్రిపోతుల దావీదు, కాంతారావు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆశాజ్యోతి అంబేద్కర్

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొడ్డు నోబుల్



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ. జయంతి సందర్భంగా కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో పర్యటించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముందుగా కైకలూరు మండలం తామరకొల్లు గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నోబుల్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాబోయే తరాలు ఎలా అభివృద్ధి చెందాలి ఏ విధముగా రాజ్యాంగాన్ని రసిస్తే ఇలాంటి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చెందుతుందోగ్రహించి ఆ విధంగానే ఆయన ఆ రోజున రాజ్యాంగాన్ని రచించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పి. విజయ ప్రతాప్, ఎ హరీష్, జి చిట్టిబాబు, ప్రకాష్, శ్యాంబాబు, జి బాబి, బి చంద్రబాబు, కె రాజ్ కుమార్, జి కిషోర్, ఎం గగన్, బి నాగేంద్ర, ఎస్ సుబ్రహ్మణ్యం, ఎస్ సుధాకర్, డి నాగేంద్ర, ఎస్ నరేష్, డి వీరబాబు, పాల్గొన్నారు.